# యోబు 2వ అధ్యాయము

**1** దేవదూతలు యెహోవా సన్నిదిని నిలుచుటకై వచ్చిన మరియొక దినము తటస్థింపగా, వారితో కూడ
అపవాది యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చెను. 2 యెహోవా – నీవు ఎక్కడనుండి వచ్చితివని వాని
నడుగగా అపవాది – భూమిలో ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు
ప్రత్యుత్తరమిచ్చెను.।3 అందుకు యెహోవా – నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా?
అతడు యథార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించిన
వాడు, భూమియందు అతనివంటి వాడెవడును లేడు. నిష్కారణముగా అతనిని పాడుచేయుటకు నీవు నన్ను
ప్రేరేపించినను అతడు ఇంకను తన యథార్థతను వదలక 4 నిలకడగా నున్నాడనగా। 5 అపవాది –
చర్మము కాపడుకొనుటకై చర్మమును, తన ప్రాణమును కాపాడుకొనుటకై తనకు కలిగినది యావత్తును
నరుడిచ్చును గదా. 6 ఇంకొకసారి నీవు చేయి చాపి అతని యెముకను అతని దేహమును మొత్తినయెడల
అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచిపోవును అనెను. అందుకు యెహోవా – అతడు నీ
వశమున నున్నాడు; అతని ప్రాణము మాత్రము నీవు ముట్టవద్దని సెలవిచ్చెను. 7 కాబట్టి
అపవాది యెహోవా సన్నిధి నుండి బయలువెళ్లి, అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధగల కురుపులతో
యోబును మొత్తెను. 8 అతడు ఒళ్లు గోకుకొనుటకై చిల్లపెంకు తీసికొని బూడిదెలో కూర్చుండగా 9
అతని భార్యవచ్చి – నీవు ఇంకను యథార్థతను వదలక యుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను.
10 అందుకతడు – మూర్ఖురాలు మాటలాడునట్లు నీవు మాటలాడుచున్నావు; మనము దేవుని వలన మేలు
అనుభవించుదుమా, కీడును మనము అనుభవింప తగదా అనెను. ఈ సంగతులలో ఏ విషయమందును
యోబు నోటిమాటతోనైనను పాపము చేయలేదు. 11 తేమానీయుడైన ఎలీఫజు, షూహీయుడైన
బిల్దదునయమాతీ యుడైన జోఫరు అను యోబు ముగ్గురు స్నేహితులు అతనికి సంభవించిన ఆపదలన్నిటిని
గూర్చి వినినవారై, అతనితో కలిసి దుఃఖించుటకును 12 అతనిని ఓదార్చుటకును పోవలెనని
ఆలోచించుకొని తమ తమ స్థలములను విడిచి వచ్చిరి. 13 వారు వచ్చి దూరముగా నిలువబడి
కన్నులెత్తి చూచినప్పుడు, అతని పోల్చలేక తమ వస్త్రములను చింపుకొని ఆకాశము తట్టు తలలమీద ధూళి
చల్లుకొని యెలుగెత్తి యేడ్చిరి.। అతని బాధ అత్యధికముగా నుండెనని గ్రహించి యెవరును అతనితో ఒక్క
మాటయైనను పలుకక రేయింబగలు ఏడుదినములు అతనితో కూడ నేలను కూర్చుండిరి.

# Job 2

1 Again there was a day when the sons of God came to present themselves before the LORD, and Satan came also among them to present himself before the LORD.

2 And the LORD said unto Satan, From whence comest thou? And Satan answered the LORD, and said, From going to and fro in the earth, and from walking up and down in it.

3 And the LORD said unto Satan, Hast thou considered my servant Job, that there is none like him in the earth, a perfect and an upright man, one that feareth God, and escheweth evil? and still he holdeth fast his integrity, although thou movedst me against him, to destroy him without cause.

4 And Satan answered the LORD, and said, Skin for skin, yea, all that a man hath will he give for his life.

5 But put forth thine hand now, and touch his bone and his flesh, and he will curse thee to thy face.

6 And the LORD said unto Satan, Behold, he is in thine hand; but save his life.

7 So went Satan forth from the presence of the LORD, and smote Job with sore boils from the sole of his foot unto his crown.

8 And he took him a potsherd to scrape himself withal; and he sat down among the ashes.

9 Then said his wife unto him, Dost thou still retain thine integrity? curse God, and die.

10 But he said unto her, Thou speakest as one of the foolish women speaketh. What? shall we receive good at the hand of God, and shall we not receive evil? In all this did not Job sin with his lips.

11 Now when Job’s three friends heard of all this evil that was come upon him, they came every one from his own place; Eliphaz the Temanite, and Bildad the Shuhite, and Zophar the Naamathite: for they had made an appointment together to come to mourn with him and to comfort him.

12 And when they lifted up their eyes afar off, and knew him not, they lifted up their voice, and wept; and they rent every one his mantle, and sprinkled dust upon their heads toward heaven.

13 So they sat down with him upon the ground seven days and seven nights, and none spake a word unto him: for they saw that his grief was very great.